మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

సృజనాత్మకతను జోడిస్తూ మహిళలు

ఆర్థికంగా ఎదగాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి, మార్చి 11 ప్రభాతవార్త:మహిళలు తమ ఆలోచనలు సృజనాత్మకతను జోడిస్తూ ఆకర్షణీయమైన ఉత్పత్తులను రూపొందించి ఆర్థికంగా మరింతగా అభివృద్ధి చెందాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. కల్వకుర్తి పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల నిర్వహణ అమలుపై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌తో ఆరా తీశారు. మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో వేస్ట్ మెటీరియల్‌ను వినియోగించి తయారు చేసిన వివిధ రకాల ఆకర్షణీయమైన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు వ్యర్థ పదార్థాలను వినూత్నంగా ఉపయోగించి తయారు చేసిన అలంకరణ వస్తువులు, గృహ వినియోగవస్తువులు మరియు హస్తకళాఉత్పత్తులను కలెక్టర్‌కు మహిళలు వివరించారు. ముఖ్యంగా పాత టైర్లను - మిగతా4లో..

ప్రభుత్వ జనరల్ దవాఖానాలను
తనిఖీ చేసిన ఇంచార్జ్ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

వ్యాధిగ్రస్తులకు మెరుగైన

సేవలు అందించాలి

దవాఖాన పరిశుభ్రంగా ఉంచాలి

ప్రభుత్వ జనరల్ దవాఖానాలను తనిఖీ చేసిన ఇంచార్జ్ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో పారిశుద్ధ్య సేవలను ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఆస్పత్రిలో పబ్లిక్ టాయిలెట్‌లను సందర్శించి టాయిలెట్ నిర్వహణ పై సిబ్బందికి సూచనలు చేశారు. నగరపాలక సంస్థ డివిజన్ 20,21 లలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాలను నగర పాలక సంస్థ మేయర్,డిప్యూటీ మేయర్,కమిషనర్ లు పాల్గొన్నారు. డివిజన్ 11లో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ట్రీస్ ఫర్ ఉమెన్స్(అమృత మిత్ర) ప్రోగ్రాం లో భాగంగా మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కమిషనర్ రామానుజుల రెడ్డిలు మొక్కలు నాటడం నాటారు. అనంతరం కమిషనర్ రామానుజుల రెడ్డి,ఫుడ్ సెక్యూరిటీ సేఫ్టీ ఆఫీసర్ తోని కలిసి హోటల్స్ , రెస్టారెంట్ లు తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా హోటల్స్‌లో కిచెన్లన్నీ పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. కార్పొరేటర్స్,కళాశాల విద్యార్థులు, ఆఫీస్ సిబ్బంది, ఎన్సీసీ విద్యార్థులు , సీనియర్ సిటిజన్, ప్రజలు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 11 ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంను త్రైమాసిక తనిఖీలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రాజకీయపార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల -మిగతా4లో..

ఈవీఎం గోదామును తనిఖీ చేస్తున్న కలెక్టర్

ఇంకో ఆప్షన్ లేదు..

సక్సెస్ రావాల్సిందే..

లేబర్ అడ్డా కాదు సరస్వతి

పుత్రుల గడ్డ అని నిరూపించాలి..

పాలమూరు బిడ్డలు కోహినూర్ వజ్రాలు

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 11 ప్రభాతవార్త : " మహబూబ్‌నగర్‌లో పుట్టిన ప్రతి బిడ్డ అసాధారణమైన వారు.. పాలమూరు అంటే లేబర్ అడ్డా కాదు.. సరస్వతీ పుత్రుల గడ్డ.. మనకు ఇంకో ఆప్షన్ లేదు... సక్సెస్ రావాల్సిందే.. త్రిబుల్ ఐటీ లో మన బిడ్డలే పాలమూరు ఉండాలి..

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

" అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని వైటిసి బిల్డింగ్ (వైటీసీ బిల్డింగ్)లో గత 45 రోజుల పాటు ఐఐటీ లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు అంటే కేవలం శ్రామిక జిల్లా కాదని, ఎన్నో అన్యాయాలు, దగా, మోసాలకు గురైన జిల్లా అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి పాలమూరు చరిత్ర ఒక ప్రధాన ఆధారమని, తెలంగాణ ఉద్యమంలో పాలమూరుకు జరిగిన అన్యాయం గురించి చెప్పి రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు జిల్లాకు పూర్తి న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే యువత తెలంగాణ చరిత్రను కొత్తగా రాసి , భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నిర్ధారించే శక్తి యువతలోనే ఉందన్నారు. అందుకే విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. ఎంత ఎత్తుకు ఎదగాలనుకుంటే అంత ఎత్తుకు ఎదగడానికి తెలంగాణ రాష్ట్రంలో అవకాశాలు చాలా ఉన్నాయని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు ఎల్లవేళలా తాను అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఎన్నో దశాబ్దాలుగా మన ప్రాంతం ఎన్నో కష్టాలు, కరువు కాటకాలు ఎదుర్కొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మనకు వనరులు లేవని కేవలం మన పూర్వీకులు ఇచ్చిన జ్ఞానమే మనకు ఉన్న ఏకైక ఆస్తి అని ఆయన అన్నారు. మన డిఎన్ఎలో ఉన్న మేధస్సు, తెలివి, కష్టపడే మనస్తత్వం, ప్రేమతో పలకరించే గుణాన్ని మనం ఆయుధాలుగా చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ శిబిరంలో పాల్గొన్న 150 మంది విద్యార్థులు తమ విజయాలతో తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. బాగా కష్టపడి చదవాలని, అది తమకోసం మాత్రమే కాకుండా కుటుంబ భవిష్యత్తు కోసం కూడా అవసరమని సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి విద్య సాగునీటి రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఈ విద్యా యజ్ఞంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు వచ్చే పది సంవత్సరాలు కష్టపడాలని పిలుపునిచ్చారు. మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం .. చెప్పిన ఎయిమ్ ఈస్ క్రైం " అనే సందేశాన్ని గుర్తుచేస్తూ, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన కోసం కష్టపడాలని విద్యార్థులకు సూచించారు. మహబూబ్‌నగర్ అభివృద్ధికి అవసరమైనన్ని నిధులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని, ఇది జిల్లాకు లభించిన గొప్ప అవకాశమని, ఇదే మన పాలమూరుకు లభించిన స్వర్ణయుగమని ఆయన అన్నారు. పాలమూరు లేబర్ జిల్లా కాదని, సరస్వతి పుత్రుల అడ్డాగా నిలిపే బాధ్యత మనందరిదని పిలుపునిచ్చారు. ఎస్సీ డి జానకి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో విద్య వైద్యం రెండూ లభిస్తే జీవితం సాఫీగా ముందుకు సాగుతుందన్నారు. మీ తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, అందుకే కసిగా చదువుకోవాలని, లక్ష్యంలో ఆడ, మగ అనే తేడా ఉండదని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివినప్పుడు నాడు ఇలాంటి ఎమ్మెల్యే లేరని, అయినా కాన్ఫిడెన్స్ తో చదివి, ఎస్సీగా ఎంపికైనట్లు ఆమె చెప్పారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ పొందిన విద్యార్థులు పదవతరగతి లో ఉత్తమ మార్కులు సాధించి, ఐఐటీలో సీటు సాధించి, ఎమ్మెల్యే కు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని ఆమె ఆకాంక్షి ంచారు. నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయడంలో సఫలీకృతం అయిన ఎమ్మెల్యే గారు పేదింటి బిడ్డల కలలను సాకారం చేయడానికి చాలా - మిగతా4లో..

ప్రజా సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం

గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి వరం ..

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ..

సొంతింటి కళ నెరవేర్చాం : ఎమ్మెల్యే జీఎంఆర్

చిన్న చింతకుంట, మార్చి 11 ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వివిధ వైద్య పరీక్షలకు గాను వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆసుపత్రిలోని ఆర్థోపెటిక్ ,కంటి పరీక్షలు, చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు, జనరల్ ఫిజీషియన్, టీబీ పరీక్షలు, గైనకాలజిస్ట్ తదితర పరీక్షలకు గాను వైద్య శిబిరాలను పరిశీలించారు. గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రజా వైద్యులు అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన మందులను అందజేయాలన్నారు. ప్రజా వైద్యానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా - మిగతా2లో..

ప్రభుత్వ దవఖానాలోని మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

వార్డులో చికిత్స పొందుతున్న
పేషంట్ల తో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

ప్రభుత్వ అసుపత్రిని

తనిఖీ చేసిన కలెక్టర్

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి...

గద్వాల మార్చి 11, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ప్రతి రోజు సమయానికి ఆసుపత్రికి హాజరవుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ల్యాబ్ రిపోర్టులు, సర్జరీలు వంటి వి వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులతో పాటు నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది వంద శాతం హాజరు ఉండాలన్నారు. ప్రతి రోజు - మిగతా4లో..

నేడు ఒక రోజు శిక్షణ

కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు,

కార్పొరేటర్లకు నిర్వహణ

హాజరు కానున్న జిల్లా ఇంచార్జి మంత్రి,

జిల్లా మంత్రులు, పార్లమెంట్

సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,

ఏర్పాట్లను సమీక్షించిన

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 11 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నేడు గురువారం (మార్చి 12) సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమీపంలోని అనంత మారుతి గార్డెన్, ఫంక్షన్ హాల్ లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు,కౌన్సిలర్‌లు, కార్పొరేటర్ల కు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం విసి కాన్ఫరెన్స్ హాల్‌లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించి తర్వా అనంత మారుతి గార్డెన్, పంక్షన్ హాల్ ను కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు నిర్వహించనున్న ఒకరోజు శిక్షణకు జిల్లాఇంచార్జి మంత్రి, జిల్లా మంత్రులు,ఎంపి., ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,మేయర్,డిప్యూటీ మేయర్,మున్సిపల్ చైర్మన్ లు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని గ్రామ సర్పంచ్ లను ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు(ఎం.పి.డి.ఓ) లు,కౌన్సిలర్ లను ఆయా మున్సిపల్ కమిషనర్ లు, నగర పాలక సంస్థ మేయర్,డిప్యూటీ మేయర్ కార్పొరేటర్‌లకు నగరపాలక సంస్థ కమిషనర్ శిక్షణా కార్యక్రమానికి ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమావేశంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మార్చి6 నుండి జూన్ 12 వరకు పది థీమ్‌లపై చేపట్టనున్న కార్యక్రమాలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,కౌన్సిలర్‌లు,కార్పొరేటర్‌లకు - మిగతా4లో..

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ కుష్బూ గుప్తా

ప్రభుత్వ పీజీ కాలేజ్‌కు

హాస్టల్స్ మంజూరు

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ పీజీ కాలేజ్ బాలుర, బాలికల హాస్టళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి.చిన్నారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో పీజీ కాలేజ్ మంజూరు చేసి నిర్మించుకోవడం జరిగిందని, అప్పటినుండి పీజీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నప్పుడు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు హాస్టల్స్ లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్న విషయం - మిగతా4లో..

మాట్లాడుతున్న వీసీ శ్రీనివాస్

సావిత్రిబాయిని

ఆదర్శంగా తీసుకోవాలి

మహిళలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలి

మహిళా దినోత్సవ వేడుకల్లో వీసీ శ్రీనివాస్

మహబూబ్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో పాలమూరు విశ్వవిద్యాలయం ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥జి ఎన్.శ్రీనివాస్ రిజిస్ట్రార్ ప్రొ॥ పి రమేష్ బాబు హాజరై ప్రసంగించారు. కీ నోట్ స్పీకర్‌గా పాలమూరు విశ్వవిద్యాలయం పూర్వపు ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ - మిగతా4లో..

తీర్థయాత్రలకు స్పెషల్ రైళ్లు

ఏప్రిల్ 28 నుండి జూన్ 12వరకు ప్రత్యేక ప్యాకేజీలు, ఐఆర్‌సిటిసి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్

మహబూబ్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త : తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ఏప్రిల్ 28 నుండి జూన్ 12వరకు 4 ప్రత్యేక ప్యాకేజీలను "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్ఎ టి సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.ప్యాకేజీ వివరాలు:1అయోధ్యకాశీ: బైద్యనాథ్ ధామ్ దర్శన్ యాత్ర (ఎస్‌సిజడ్‌బిజి56): పూరి కోణార్క్ బైద్యనాథ్ ధామ్ వారణాసి అయోధ్య ప్రయాగరాజ్. ఈ యాత్ర ఏప్రిల్ 28వ తేదీన ప్రారంభమై మే 7 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,700/3 ఏసీ ధర 26,100/ 2 ఏసీ ధర 34,100/ ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని,దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా వెళ్తుంది.2 హరిద్వార్ మాతా వైష్ణోదేవి రిషికేష్ యాత్ర: (ఎస్‌సిజడ్‌బిజి57): మధురబృందావనంమాతా వైష్ణోదేవిహరిద్వార్ రిషికేశ్. ఈ యాత్ర మే 12వ తేదీన ప్రరంభమై మే 21వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,500/ 3 ఏసీ ధర 25,700/ 2 ఏసీ ధర 33,400/ ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై భువనగిరి, జనగాం, కాజీపేట, పెద్దపల్లి, మంచిర్యాల్, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్హర్ష, వార్తా నాగ్పూర్ మీదుగా వెళ్తుంది. 3.అరుణాచలం చిదంబరంతో దివ్య దక్షిణ యాత్ర : (ఎస్‌సిజడ్‌బిజి58): తిరువణ్ణామలై (అరుణాచలం) రామేశ్వరం మధురై కన్యాకుమారి త్రిచి తంజావూరు చిదంబరం. ఈ యాత్ర మే 24 వ తేదీన ప్రారంభమై మే 31 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14,500/, 3 ఏసీ ధర 21,700/ , 2 ఏసీ ధర 27,900/ ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుంది. 4.బైద్యనాథ్ ధామ్‌తో అయోధ్య కాశీ పుణ్య క్షేత్ర యాత్ర యమునా నది పుష్కరాలు ప్రత్యేకం : (ఎస్‌సిజడ్‌బిజి59): పూరి కోణార్క్ బైద్యనాథ్ ధామ్ వారణాసి అయోధ్య ప్రయాగరాజ్. ఈ యాత్ర జూన్ 03 వ తేదీన ప్రారంభమై జూన్ 12 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,700/, -మిగతా4లో..

"మా బిడ్డను కాపాడండి"...

కన్నీటితో విజ్ఞప్తి చేస్తున్న తల్లిదండ్రులు

తల్లిదండ్రులతో చిన్నారి ప్రసన్న

మద్దూరు, మార్చి 11 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మద్దూరు మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన హనుమంతు-అనిత దంపతులకు ముగ్గురు పిల్లలు. వారిలో రెండవ కుమార్తె ప్రసన్న పుట్టినప్పటి నుంచే తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతోంది. తలకు సంబంధించిన వ్యాధి (తల సేమియా) తో పోరాడుతున్న ఈ చిన్నారి చికిత్స కోసం రూ.30 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు రోజువారీ కూలి పనులతో జీవనం సాగిస్తూ చికిత్స ఖర్చులు భరించడం కష్టంగా మారింది. ఈ విషయం పత్రికలు, టీవీ ఛానళ్లలో వెలుగులోకి రావడంతో కొంతమంది దాతలు స్పందించి ఆర్థిక సహాయం అందించారు.చెన్నారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ హన్మిరెడ్డి రూ.30 వేలు, రేణువట్ల 10వ వార్డు కౌన్సిలర్ బంగారు గోవిందు రూ.30 వేలు, అల్లిపూర్ కావలి కృష్ణయ్య రూ.2 వేలు అందించి చిన్నారి చికిత్సకు ఆర్థిక సాయం చేశారు. ఇంకా చికిత్సకు భారీగా ఆర్థిక సాయం అవసరమని కుటుంబ సభ్యులు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి చిన్నారి ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

ఐక్యత ఫౌండేషన్ సహకారంతో వాటర్ ప్లాంట్

వెల్దండ, మార్చి 11 ప్రభాతవార్త: వెల్దండ మండలంలోని శంకర్‌కొండ తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.1.50 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించడానికి ఎప్పుడు ముందుంటానన్నారు. ఇదివరకే గ్రామంలో 15 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులను పూర్తి చేశామ న్నారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించా రు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరమేశ్వరి నారాయణ నాయక్, సర్పంచ్ రమేష్ నాయక్, కళ్యాణ్, ఘాన్సీరామ్, రవి, గోపాల్, రత్ని, బుజ్జిలతో పాటు తదితరులు ఉన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

నిర్భయంగా పరీక్షలు రాయండి

టెన్త్ విద్యార్థులకు మండల విద్యాధికారిణి ఉషారాణి సూచన

భూత్పూర్, మార్చి 11, ప్రభాతవార్త : పరీక్షల్లో సాధన చేస్తేనే ఉత్తమ ఫలితాలు అందుకుంటారని భూత్పూర్ మండల విద్యాధికారిణి ఉషారాణి టెన్త్ విద్యార్థులకు సూచించారు. ఎంఈఓ భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి టెన్త్ విద్యార్థులకు సూచనలిచ్చారు. ఈసందర్భంగా ఎంఈఓ ఉషారాణి మాట్లాడుతూ టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థి దశలో టెన్త్ క్లాస్ మార్కులు జీవితంలో ఉన్నత శిఖరాల అధిరోహణకు ప్రామాణికాలుగా నిలుస్తాయన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి వత్తిడులకు లోనుకాకుండా బ్జెక్టులపై దృష్టిని సారించి పరీక్షలు రాసి ఉన్నత మార్కులు, గ్రేడ్‌ను సాధించాలని సూచించారు. టెన్త్ అనంతరం ఉన్నత చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు పలు సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. విద్యతో పాటు వినయం, మంచి క్రమశిక్షణను విద్యార్థులు అలవరచుకోవాలని ఎంఈఓ ఉషారాణి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పి నాగేంద్రం, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, తెలుగు పండిట్ గుముడాల చక్రవర్తిగౌడ్ ఇతర ఉపాధ్యాయులు జ్యోతి, శారద తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న భూత్పూర్ ఎంఈఓ ఉషారాణి

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జాయింట్ డైరెక్టర్, నోడల్ ఆఫీసర్ సీడీఎం ఏవి మమత

జడ్చర్లలో పలు అభివృద్ధి పనుల పర్యవేక్షణ

జడ్చర్ల, మార్చి11 ప్రభాతవార్త : జడ్చర్ల మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాయింట్ డైరెక్టర్, నోడల్ ఆఫీసర్ సీడీఎం ఏవి.మమత సూచించారు. జడ్చర్ల మున్సిపల్ పట్టణంలో జాయింట్ డైరెక్టర్ నోడల్ ఆఫీసర్ సీడీఎం ఏ వి.మమత బుధవారం 7వార్డ్‌లో అమృత్ మిత్రలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అమృత్ స్కీం కింద ,సిగ్నల్ గడ్డ ఏరియాలో నూతనంగా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంకును, పోచమ్మ గుడి దగ్గర ఉన్న నీటి కుంటను, పట్టణ పరిశుభ్రతను పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ జి.లక్ష్మారెడ్డి, ఏఈ గాయత్రి, వార్డ్ కౌన్సిలర్లు ఉమాదేవి, ఉమా శంకర్ గౌడ్, కుమ్మరి రాజు, మహిళా సంఘాల మహిళా మణులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మమత

నేడు సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు శిక్షణ

నారాయణపేట, మార్చి 11 ప్రభాతవార్త : ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12తేదీరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి తెలిపారు. నారాయణపేటలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో ఈజిల్లా స్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, నాలుగుమున్సిపాలిటీల కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి హాజరవుతారని తెలిపారు. శిక్షణ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరాలు తెలియజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అధికారులు, నిపుణులు ఈ శిక్షణలో పాల్గొని మార్గ నిర్దేశం చేయనున్నారని చెప్పారు. జిల్లాలోని అన్ని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు తప్పనిసరిగా హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

మాదకద్రవ్యాలపై ప్రహరీ క్లబ్ అవగాహన కార్యక్రమం

నారాయణపేట, మార్చి 11 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లా కేంద్రం లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రహరీ క్లబ్ సభ్యులకు మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నారాయణపేటలో నిర్వహించారు. జిల్లా పోలీస్ విభాగంలోని ఈగిల్ విభాగం సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. 2025 సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎన్‌డీపీ రిపోర్ట్‌లో కేసులు నమోదైన పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎంపిక చేసిన 20పాఠశాలల నుంచి ప్రహరీక్లబ్ ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ శిరీష మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని ఆమె తెలిపారు. స్నేహితుల ప్రభావంతో డ్రగ్స్‌కు అలవాటు పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనుమానాస్పద పరిస్థితులు గమనించినప్పుడు వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఏఎంఓ విద్యాసాగర్ విద్యార్థి దశలో మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. సీఎంఓ రాజేందర్ కుమార్ మాదకద్రవ్యాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకమని అన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు డ్రగ్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.


డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

తాగునీరు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి, మార్చి 11 ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్య జీవన ప్రమాణాలు మెరుగుపడేలా గ్రామాలు, పట్టణాల్లో నివసించే ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజూ అందించే త్రాగునీరు సురక్షి తంగా ఉండేలా పూర్తిస్థాయిలో శుద్ధి చేసి సరఫరా చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మిషన్ భగీరథ గ్రిడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా త్రాగునీటి శుద్ధి ప్రక్రియ, నీటి శుద్ధి కేంద్రం పనితీరును సమగ్రంగా కలెక్టర్ పరిశీలించారు. నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న నీటి నాణ్యత పరీక్షలను కలెక్టర్ పరిశీలించి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. శుద్ధి ప్రక్రియలో పాటిస్తున్న విధానాలు, నీటి నిల్వ ట్యాంకులు, ఫిల్టరేషన్ వ్యవస్థ, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షల సామర్థ్యం తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. నీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అందే త్రాగునీరు పూర్తిగా సురక్షి తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి శుద్ధి ప్రక్రియను నిరంతరం పర్యవేక్షి స్తూ నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలకు అందించే త్రాగునీరు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఎలాంటి నిరక్ష ్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ నిర్వహించే నీటి పరీక్షల నివేదికలను క్రమం తప్పకుండా నమోదు చేసి భద్రపరచాలని కలెక్టర్ సూచించారు. అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కల్వకుర్తిలోని 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా ప్రతిరోజూ కల్వకుర్తి మరియు అచ్చంపేట నియోజకవర్గాల్లోని సుమారు 460 గ్రామాలకు, అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి రోజుకు సుమారు 50 మిలియన్ లీటర్ల త్రాగునీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహ్మద్ హుస్సేన్, మిషన్ భగీరథ ఏఈ సంతోష్, తహసిల్దార్ ఇతర అధికారులు సంబంధిత శాఖల అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

అభివృద్ధికి అడ్డుపడితే ఆత్మకూరులో అడుగుపెట్టనివ్వం

ఆత్మకూర్ మార్చి 11, ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గం లోని ఉమ్మడి ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు అడ్డుపడితే బీజేపీ నాయకులను ఆత్మకూరులో అడుగుపెట్టనివ్వమని ఆత్మకూర్ మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి వైస్ చైర్పర్సన్ నల్లగొండ శ్రీనివాసులు ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా తదితరులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆత్మకూరు మండలంలో గత పది సంవత్సరాలుగా అభివృద్ధి కుంటుపడిపోయిన విషయాన్ని రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి గుర్తించి యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనుల కొనసాగిస్తున్నారని అందులో భాగంగానే ప్రదర్శిని జూరాల ప్రాజెక్టు సేఫ్టీ కోసమే జూరాల గ్రామం వద్ద అదనపు వంతెన నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధికి సహాయ పడకుండా అడ్డుపడడం బిజెపి మరియు టిఆర్ఎస్ నేతలకు ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గద్వాల్ మరియు ఆత్మకూరు పట్టణాలను కలుపుతూ కొత్తపల్లి వద్ద నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాన్ని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డి కె అరుణమ్మ మరియు తమ్ముడు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కలిసి కుట్రలు పందుతున్నారని అభివృద్ధిని అడ్డుకుంటే వారికి భవిష్యత్తులో పుట్టగతులు లేకుండా చేస్తామని వారు హెచ్చరించారు. అందులో భాగంగానే బిజెపి నాయకులు ఆత్మకూరు మండలంలో హంగామా సృష్టిస్తూ బ్రిజినిర్మానాన్ని ఆపేందుకు తాము కృషి చేస్తామని సేఫ్టీ బ్రిడ్జి నిర్మాణం జూరాల గ్రామం వద్ద కాకుండా మరో దగ్గర నిర్మించాలంటూ బిజెపి నాయకులు చేస్తున్న ప్రయత్నాలను ఇకనైనా విరమించుకోవాలని లేని పక్షంలో ఆత్మకూరు పట్టణంలో బిజెపి నేతలకు తిరిగి అర్హత లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వారు హితోపలికారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఏ మాత్రం సహాయ సహకారాలు అందించకపోవడమే కాకుండా బిజెపి ఎంపీల ద్వారా పనులను అడ్డుకునేందుకు తోడ్పాటు అందించడం ఇకనైనా మానుకోవాలని వారు హితోపలికారు. బిజెపి మరియు టిఆర్ఎస్ నేతలకు చేతనైతే ఆత్మకు అభివృద్ధి కోసం తగిన సూచనలు సలహాలు ఇవ్వాలి కానీ అభివృద్ధిని అడ్డుకుంటే మాత్రం సహించబమని వారు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ కౌన్సిలర్లు దండు శ్రీనివాసులు, కోట్ల తిరుపతి, జుబేదా బేగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి పంపు శ్రీనివాసులు, మని వర్ధన్ రెడ్డి, మహేష్, బుచ్చన్న, వెంకటన్న తదితరులతోపాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్

ఉపాధి హామిని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర

అమరచింత మార్చి 11, ప్రభాతవార్త : మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతుందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, జాన్ వెస్లీ అన్నారు. బుధవారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ, వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం లో గ్రామీణ కూలీల ఉపాధి కోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేశారని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వి బి జి రామ పేరు పెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి అరకొర నిధులు కేటాయించి కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 భరించాలని నిబంధనను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి మహాత్మా గాంధీ ఉపాధి పథకానికి2 లక్షల కోట్ల నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశంలో అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఉపాధి హామీ కూలీలకు ఓరేస్ ప్యాకెట్లతోపాటు ఫస్ట్ ఎయిడ్ బాక్స్, పనిముట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20 నుండి ఉద్యమాలకు సిద్ధమవుతున్నామని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, ఎండి జబ్బర్, జిఎస్ గోపి, సిపిఎం సీనియర్ నాయకులు ఎండి మహమ్మద్, సిపిఎం జిల్లా నాయకులు బి వెంకటేష్, అజయ్, బుచ్చన్న, రాఘవేంద్ర, శంకర్, రాజు, బిల్లా, విజయ్, అశోక్, అనంతమ్మ, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

ఉత్తమ క్రమశిక్షణే ఉజ్వల భవిష్యత్తుకు పునాది

భూత్పూర్, మార్చి 11, ప్రభాతవార్త : విద్యార్థుల ఉత్తమ క్రమశిక్షణే ఉజ్వల భవిష్యత్తుకు పునాదిని వేస్తోందని భూత్పూర్ మున్సిపాలిటీ ఐదోవార్డు కౌన్సిలర్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కెంద్యాల పద్మానరేందర్ అన్నారు. బుధవారం అమిస్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవానికి వారి ఆహ్వానం మేరకు కౌన్సిలర్ కెంద్యాల పద్మానరేందర్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. విద్యార్థులు వివిధ కేడర్లలో నిర్వహించిన, ప్రదర్శించిన పదవులను ఆమె తిలకించారు. ఈ సందర్భంగా పద్మానరేందర్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి నాయకత్వ లక్షణాలతో పాటు గురుతర బాధ్యతల్ని నిర్వర్తించేందుకు పాఠశాలల్లో స్వపరిపాలన దోహదపడుతుందని పేర్కొన్నారు. చిన్నారుల ప్రతిభ ను సందర్భంగా కౌన్సిలర్ పద్మానరేందర్ ప్రశంసించారు. విద్యతో పాటు విద్యార్థులకు క్రీడలు, వ్యాయామం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుజాత ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వపరిపాలనలో పాల్గొన్న కౌన్సిలర్ కెంద్యాల పద్మానరేందర్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం పంపిణీ స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. లాల్ కోటలోని ఉన్నత పాఠశాలలో 12 లక్షలతో అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి, 10 లక్షలతో నిర్మించనున్న మహిళా సమైక్య భవనం , 30 లక్షలతో చేపట్టనున్న గౌడన్ నిర్మాణానికి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుండడానికి ఈ అభివృద్ధి పనులే నిదర్శనమని ఆయన తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కళ ను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. గ్రామంలో మంగలి కొండప్ప, ఇమామ్ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ నిరుపేదల ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఒక వరమన్నారు. మండలంలోని 14 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. నెల్లికొండి, సీతారాంపేట గ్రామాలకు చెందిన ఒక్కొక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు డి వెంకటన్న ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శశికాంత్, తహసిల్దార్ ఎల్లన్న, ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు, ప్రజా వైద్యురాలు శిరీష, దేవరకద్ర మార్కెట్ చైర్మన్ కథలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సర్పంచులు మానస దశరథ్, గోపాల్, ఈశ్వర్ సింగ్, దామోదర్ ,పార్టీ నాయకులు ఎస్ వెంకటేష్, వట్టెం శివకుమార్, దామోదర్, వజీర్ బాబు, బత్తుల బాలరాజ్, గూడూరు శేఖర్, శ్రీనివాస గౌడ్ ,ప్రతాప్ ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ మహిళా సదస్సుకు

నిడ్జింత సర్పంచ్ సి.రజిత

మద్దూరు, మార్చి 11 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ మహిళా సదస్సుకు నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామసర్పంచ్ సి.రజిత హాజరు కానున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన 16 మంది మహిళా సర్పంచుల్లో ఆమె కూడా ఒకరుగా ఎంపిక కావడం విశేషం. సదస్సులో పాల్గొనేందుకు ఆమె ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి సహా కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. గ్రామానికి చెందిన సర్పంచ్ జాతీయ స్థాయి సదస్సుకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా దుశ్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

దుశ్యంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నవాబుపేట, మార్11 ప్రభాతవార్త : మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుశ్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పుట్టినరోజు వేడుకల సంబరాలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంలోమండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, ఏఎంసీ చైర్మన్ హరలింగం, యువజన అధ్యక్షుడు నీలకంఠం, బంక ఆంజనేయులు వెంకటయ్య, బడుగుల రవి రాజేష్ మరికంటి నరసింహులు, మచేందర్ ఆనంద్ కొల్లి నర్సింలు బాలరాజు, బక్క బాలయ్య సత్యం, బాబర్ మాధవులు, ఎరుకలి రాము బ్యాగరి నర్సిములు నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు అందజేత

ప్యాడ్లు, పెన్నులు అందజేసిన దృశ్యం

నవాబుపేట, మార్చి 11 ప్రభాతవార్త : పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న మండల పరిధిలోని ఎనుమనగండ్ల పాఠశాల పదవ తరగతి 80 మంది విద్యార్థిని, విద్యార్థులకు నవాబుపేట ఐఐఎఫ్ఎల్ గోల్డ్‌లోన్ సంస్థ బ్రాంచ్ మేనేజర్ మరియు స్టాఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం ప్యాడ్లు పెన్నులు, హాల్ టికెట్ సేఫ్ కవర్లు, అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్ నవాబుపేట బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలను ఉన్నత స్థాయి లక్ష్యంతో ఫస్ట్ క్లాస్ మార్కులతో పాస్ అవ్వాలని మనస్ఫూర్తిగా ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్ సంస్థ తరపున కోరుకుంటున్నామని సహకరించిన ప్రజా ప్రతినిధులకు, ఎనుమనగండ్ల ఉన్నతపాఠశాల హెడ్మాస్టర్, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట గోల్డ్ లోన్ సిబ్బంది యాదగిరి, యాదయ్య శ్రీ చరణ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ పదవుల్లో అవకాశం కల్పించండి

- బీఆర్ఎస్ నాయకుడు ఎండి షాకీర్

భూత్పూర్, మార్చి 11, ప్రభాతవార్త : కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకుని ఉంటూ, పార్టీ కోసం పనిచేస్తున్న తనకు పార్టీ పదవుల్లో అవకాశం కల్పించాలని భూత్పూర్ మండలం అన్నా సాగర్ గ్రామానికి చెందిన ఎండి షాకీర్ బీఆర్ఎస్ మండల, జిల్లా అధ్యక్షులకు బుధవారం విడివిడిగా అభ్యర్థనలు పంపారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా పార్టీ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకులు, కార్యకర్తలకు చేరవే స్తూ పార్టీనే నమ్ముకుని ఉంటున్న తనకు పార్టీలో కీలక పదవు లు అప్పగిస్తే చిత్తశుద్ధితో పనిచేసి పార్టీకి సేవచేస్తానని, తనకు పార్టీ పదవుల్లో అవకాశం కల్పించాలని షాకీర్ పార్టీ అధ్యక్షుల్ని కోరారు.

ఎండి షాకీర్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు

కలెక్టర్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షుడు

మహబూబ్‌నగర్ మార్చి 11 ప్రభాతవార్త: నూతన కలెక్టర్ ఖుష్బూ గుప్తాను బుధ వారం డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలబొకె అందజేసి శాలువాతో సత్కరించారు. జిల్లా అభివృద్ధిలో తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. అదే విధంగా నూతన రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జేఎల్ బి.హరిప్రియను కూడా మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, కార్పొరేటర్ ఉమేర్ కొత్వాల్, నాయకులు రాజేందర్ రెడ్డి, మహ్మద్ అవేజ్ అహ్మద్, బండి మల్లేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసి బొకే అందజేస్తున్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నారాయణ పేట, మార్చి11 ప్రభాతవార్త: నారాయణ పేట జిల్లా ఉట్కూరు మండలంలోని అమీన్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హెచ్ఎమ్‌గా జి. నరేష్, కలెక్టర్‌గా కె.మనోజ్, డీఈవోగా పి.శ్రీధర్, ఎంఈవోగా కె.పావని, సీఎచ్ఎమ్‌గా కె.సాయిప్రియ పాత్రలను విద్యార్థులు పోషించి పాఠశాలకు రావడం అందరినీ ఆకట్టుకుంది. అలాగే భూమిక, నిహారిక, శివాని, అనిల్, నవీన్ తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించారు. విద్యార్థుల ప్రతిభను చూసి ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. విక్టర్ పాల్, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, జి. భార్గవి, జి. ప్రసాద్ పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

పెద్దపొర్లలో: నారాయణ పేట జిల్లా పెద్దపొర్లలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతుల్లో పాఠాలు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కలెక్టర్‌గా కళ్యాణి, జిల్లా విద్యాధికారిగా విజయ్, మండల విద్యాధికారిగా అరవింద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మనీష వ్యవహరించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగప్ప, గ్రామ సర్పంచ్ బోయినపల్లి కాశమ్మ, పాఠశాల చైర్మన్ అనురాధ, శివరాణి భాయ్‌లు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందిం చడంలో సహాయపడతాయని తెలిపారు. ఉపాధ్యాయులుగా ఉత్తమంగా బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ రాజశేఖర్, ఉపాధ్యాయులు నరేందర్, రాజశేఖర్, కృష్ణ, రాజశ్రీ, అశోక్, సాయిపూజతో పాటు గ్రామస్తులు నరేష్, వెంకటేష్, కృష్ణయ్య, మాల శ్రీనివాస్, మద్దెలబండ బాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వల్లూరులో ఇఫ్తార్ విందు

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సహకారంతో 22ఏళ్లుగా కొనసాగుతున్న కార్యక్రమం

మాజీ మంత్రి డా.సి. లక్ష్మారెడ్డి సహకారంతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన దృశ్యం

జడ్చర్ల, మార్చి 11 ప్రభాతవార్త: మాజీ మంత్రి డా.సి. లక్ష్మారెడ్డి సహకారంతో 2004 నుంచి క్రమం తప్పకుండా రంజాన్ సందర్భంగా ప్రతి ఏడాది ప్రతి మసీద్ వద్ద ముస్లింలకు పండ్లు పంపిణీ కార్యక్రమం కొనసాగుతూ వస్తున్నది. ఇందులో భాగంగా బుధవారం వల్లూరు గ్రామంలోని ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జడ్చర్ల మండల బిఆర్ఎస్‌పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు వల్లూరు వీరేష్ పాల్గొని బిన్నత్వంలో ఏకత్వం ఉన్న మన భారతదేశంలో హిందూ ముస్లిమ్ ఐక్యమత్యంతో మెలగాలని, హిందూముస్లిమ్ బాయిబాయి అనితెలిపారు. కార్యక్రమంలో మజీద్ ఇమాంజహంగీర్, గౌరవాధ్యక్షుడు రషీద్, అధ్యక్షుడు ఇంతియాజ్ పెద్దలు అహ్మద్, బాబుజాని, మహమూద్, నల్లాల పాషా, సలాం, గౌస్, ఖాజపాష, వార్డు మెంబర్లు షేరు, రూప్సింగ్ నవాబ్, చాన్ పాషా, నిరంజన్, ఖాదర్, జబీ, ఖలీల్, సోహేల్ అర్మాన్, షఫీ, శంకర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న నీలి మహేష్

దేవరకద్ర, మార్చి11 ప్రభాతవార్త: పాలమూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నెలివిడి గ్రామానికి చెందిన ఆంజనేయులుకి ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని డాక్టర్లు చెప్పడంతో వెంటనే ఆంజనేయులు కుటుంబ సభ్యులు సోను సూద్ ఫౌండేషన్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ సెంబర్ అయినటువంటి కౌకుంట్ల మండలానికి చెందిన నీలిమహేష్ హాస్పిటల్‌కు చేరుకున్నారు. ఆంజనేయులుకి ఓ పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు చెప్పారు. వెంటనే నీలి మహేష్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఓ పాజిటివ్ రక్తం ఇచ్చి, ఏడోసారి, రక్తదానం చేసి ఆంజనేయులుని కాపాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బుఅవసరం ఎప్పుడు వస్తుందో మనకు అందరికీతెలుసు, ఒకరోజు కాకపోయినా మరొకరోజు చెల్లించవచ్చు. కానీ మనిషి ప్రాణానికి ఎప్పుడు ఏ ఆపద వస్తుందో తెలియదు. దయచేసి అందరూ ఆలోచించి మీయొక్క బ్లడ్ గ్రూప్ ఏంటో చెక్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయండి అని కౌకుంట్ల మండలానికి చెందిన నీలి మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సోను సూద్ సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న నీలి మహేష్

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కోయిలకొండ మార్చి 11, ప్రభాతవార్త: కోయిలకొండ మండలం పారుపల్లి గ్రామంలోని శ్వేతా విద్యా మందిర్‌హై స్కూల్‌లో బుధవారం ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సందడితో పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణంలా తలపించింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఒకరోజు పాఠశాలలో తోటి విద్యార్థులకు చక్కటి విద్యా బోధన చేశారు. జిల్లా కలెక్టర్లుగా సుప్రన్య, సురేష్, వరలక్ష్మి, సమీక్ష, డిఈఓ గా విజయలక్ష్మి, మనోజ్, నందిని, ఎంఈఓ గా సాయిశ్రీ, సాత్విక్, మధులత, ప్రిన్సిపాల్‌గా సోనియా, స్వప్న, శరణ్య, శ్రీవాస్తవ, వెంకటేశ్వర్ రెడ్డి, పి ఈ టి లుగా గణేష్, అజయ్, శివమణి, అరుణ్, అఖిల్, భరత్, కరస్పాండెంట్ గా ఆదిత్య లు వ్యవహరించారు. తరగతి గదులలో చక్కటి బోధన చేసిన వారికి పాఠశాల చైర్మన్ నరేందర్, ప్రిన్సిపాల్ సుహార, పాఠశాల సిబ్బంది బహుమతులను ప్రదానం చేశారు.

ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలి

■ **గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల మార్చి11, ప్రభాతవార్త: లైసెన్స్ సర్వేయర్లు నిబంధనల ప్రకారం ప్రజలకు ఉత్తమమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న 69 మందికి లైసెన్స్ పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే సర్వేకు సంబంధించిన సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ప్రైవేటు భూములతో పాటు నక్ష లేని గ్రామాలకు సర్వే చేయవచ్చన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రైవేట్ సర్వేయర్లకు పారితోషికం చెల్లించబడుతుందని తెలిపారు. ఆయా భూముల బౌండరీల సర్వేకు, ఇతర పనులకై దరఖాస్తు చేసుకున్న పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలను అనుసరించి సర్వే చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ క్రమబద్ధీకరణకు కూడా లైసెన్స్ సర్వేయర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. లైసెన్సు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన వారందరికీ కలెక్టర్ లైసెన్స్ పత్రాలనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్‌రెడ్డి, జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి నూకరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గోవిందు, వివిధ మండలాల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలేష్‌కు లైసెన్స్ ధ్రువీకరణ పత్రాన్నిఅందజేస్తున్న కలెక్టర్

12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ

గద్వాల మార్చి 11, ప్రభాతవార్త: ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ గురువారం గద్వాలలోని బీరెల్లి రహదారిలో ఉన్న బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన జోగులాంబ గద్వాల జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు జిల్లా స్థాయిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల సర్పంచులు, 4 మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే మెరుగైన విద్యా బోధన

గద్వాల మార్చి 11, ప్రభాతవార్త: ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిష్ణాతులైన అధ్యాపకులు మెరుగైన విద్యా బోధన చేస్తారని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాలలోని ప్రభుత్వ ఎంఎఎల్ డీ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముద్రించిన కరపత్రాలను బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో కళాశాల అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో ఆంగ్ల, తెలుగు మాధ్యమంలో అనేక కోర్సులు ఉన్నాయని, ఇక్కడ విద్యను అభ్యసించిన వేలాదిమంది మంచి స్థాయిలో స్థిరపడడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు దోస్త్ వెబ్ ఆప్షన్ లలో ఈ కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఎన్నుకోవాల్సిందిగా ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు షేక్ కలందర్ భాష, అధ్యాపకులు చంద్రమోహన్, సంపత్ కుమార్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల చేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్, తదితరులు

శిక్షణ కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్.ఖీమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి, మార్చి11 ప్రభాతవార్త: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ మార్చి 12న నిర్వహించబోయే సర్పంచులు, కౌన్సిలర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్.ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, సర్పంచులు గురువారం స్థానిక కళ్యాణ సాయి గార్డెన్ లో నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్‌మాధవి, జడ్పీ సిఈఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిపిఓ రఘునాథ్‌రెడ్డి, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డితో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల చైర్‌పర్సన్‌లు, వైస్‌చైర్ పర్సన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులు గురువారం నిర్వహించే ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి హాజరవుతారని, వారికి శిక్షణతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వచ్చినప్రజా ప్రతినిధులకు మంత్రులు, శాసన సభ్యులు, జిల్లా అధికారులు అవగాహన కల్పిస్తారని కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక, తాగునీరు, మధ్యాహ్న భోజనం, ఎల్ఈడి స్క్రీన్, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు వంటి చర్యలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అదనపు కలెక్టర్

స్తంభించిన రవాణా..

ఇబ్బందులో ప్రయాణికులు

జాతీయ రహదారి (167) పై కర్ణాటక బంద్ ప్రభావం

ట్రాఫిక్ స్థంభించిన దృశ్యం

కృష్ణ, మార్చి 11 ప్రభాతవార్త: కర్ణాటకలో షెడ్యూల్డ్ కులాల అంతర్గత రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ దళిత సంఘాలు నేడు కర్ణాటక రాష్ట్రం బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నిరసనల ప్రభావంతో తెలంగా ణకర్ణాటక సరిహద్దు ప్రాంతామైన నారాయణపేట జిల్లా కృష్ణ మండల టై రోడ్డు సరిహద్దుల్లో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణలోని కృష్ణ మండలం సరిహద్దుల గుండా గుల్బర్గా, యాదగిరి, హైదరాబాద్ ఇతర జిల్లా నుంచి జాతీయ రహదారి 167 మరియు150 నుంచి కర్ణాటకకు వెళ్లే లారీలు, ప్రైవేట్ బస్సులు, ఇతర వాహనాలను పోలీసులు సరిహద్దు వద్దే నిలిపివేశారు. ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన ప్రయాణికులు సరిహద్దు గ్రామాల వద్ద పడిగాపులు కావలసిన పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఇతర ముఖ్య కార్యకలాపాలకు వెళ్లే వారికి ఇబ్బందిగా మారింది. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద 2కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. అత్యవసర సేవలు అంబులెన్స్ వంటివి మినహా మిగిలిన వాహనాలేవీ అటువైపు వెళ్లనివ్వడం లేదు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరిహద్దు ప్రాంతాల్లో తెలంగాణ, కర్ణాటక సీఐ, ఎస్సైలు, పోలీసులు భారీగా మోహరించి భద్రతను పర్యవేక్షించారు.

వేసవిలో కూరగాయల సాగు అద్భుతం

నారాయణపేట, మార్చి 11 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా శాసనపల్లి గ్రామంలో వేసవి కాలంలో కూరగాయల సాగు విస్తృతంగా సాగుతోంది. పట్టణానికి సమీపంలో ఉండటం వల్ల గ్రామ రైతులు అధికంగా కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. టమాటా, వంకాయ, మిరపకాయ, ఆకుకూరలు, బీరకాయ, బెండకాయ వంటి పంటలను రైతులు విస్తృతంగా పండిస్తున్నారు. ప్రతిరోజూ నారాయణపేట మార్కెట్‌కు తాజా కూరగాయలను రైతులు సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దివాకర్ శాసనపల్లి గ్రామాన్ని సందర్శించారు. రైతుల పొలాల్లో సాగవుతున్న పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వంకాయ తోటల్లో పురుగులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా మందులు పిచికారీ చేయాలని సూచించారు. తోటను సక్రమంగా సంరక్షిస్తే సంవత్సరం వరకు పంట దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వేసవి కాలంలో మంచి దిగుబడి ఇచ్చే రకాల మొక్కలను ఎంపిక చేసుకొని సాగు చేయాలని రైతులకు సూచించారు. కూరగాయల సాగు రైతులకు మంచి ఆదాయం అందిస్తుందని చెప్పారు. ప్రతి కుటుంబానికి రోజువారీ ఆదాయం రావాలంటే కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షులు గంప శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కోటకొండ లింగప్పకూరగాయల తోటను కూడా అధికారులు సందర్శించారు. జాజాపురం రైతు సంఘం నాయకుడు లక్ష్మీకాంత్ ఈ విషయాన్ని వెల్లడించారు.

రైతులు సాగుచేస్తున్న కూరగాయలను పరిశీలిస్తున్న దృశ్యం

భూత్పూర్‌లో కొనసాగుతున్న ప్రగతి ప్రణాళిక పనులు

భూత్పూర్, మార్చి 11, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6నుంచి చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పనులు భూత్పూర్‌లో గడిచిన ఐదు రోజుల నుంచి చురుకుగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం స్వయం సహాయక బృందం(ఎస్‌హెచ్‌జి) మహిళా సభ్యులు పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ పి చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో పట్టణంలోని పలు వార్డులలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అమృత్ మిత్ర పథకం ద్వారా శుద్ధ తాగునీటి సరఫరా, శుద్ధ జల పరీక్షలు నిర్వహించారు. పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో నాణ్యమైన, పరి శుభ్రమైన ఆహార పదార్థాలు అందిస్తున్నదీ లేనిదీ తనిఖీ చేశారు. డ్రైనేజీలు, టాయిలెటరీస్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ పి చంద్రశేఖర్‌రావుతో పాటు స్వచ్ఛ సర్వేచ్చన్ ఇంచార్జి శివప్రసాద్, మున్సిపాలిటీ సూపరిన్‌టెండెంట్ నర్సింహులు, మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంధితో పాటు ఆర్పీలు సువర్ణ, విజయలక్ష్మి, దనలక్ష్మి, కల్పన, అనురాధ, బాలస్వామితో పాటు ఇతర ఆర్పీలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న మున్సిపల్ కమిషనర్

నేడు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం

నారాయణపేట, మార్చి 11 ప్రభాతవార్త: ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా.వినీత్ తెలిపారు. మార్చి 12వ తేదీ గురువారం ఉదయం11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా ప్రజలు, పిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా తెలియజేయడానికి ఎస్పీ కార్యాలయ నంబర్ 0850 6281182 కు కాల్ చేయవచ్చని పేర్కొన్నారు. ప్రజలతో స్వయంగా మాట్లాడి ఫిర్యాదులు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తామని ఎస్పీతెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మసీదుల్లో పండ్ల పంపిణీ

డా.సి.లక్ష్మా రెడ్డి 24ఏండ్లుగా సంప్రదాయం కొనసాగింపు

మసీదుల్లో పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

జడ్చర్ల, మార్చి11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సి. లక్ష్మారెడ్డి రంజాన్ మాసం సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని మసీదుల్లో ఉపవాసదారుల కోసం పండ్లను పంపిణీ చేయిస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఇఫ్తార్ సమయానికి ఉపవాసదారులకు సౌకర్యంగా మసీదులకు పండ్లను పంపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు మహ్మద్ అలీ దానిష్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాదేపల్లి పి.మురళి మాజీ ముడా డైరెక్టర్ మీడియాతో మాట్లాడుతూ డా. సి. లక్ష్మా రెడ్డి గత 24 సంవత్సరాలుగా రంజాన్ మాసంలో ఉపవాసదారుల కోసం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది సామాజిక సౌహార్దతన, సోదరభావాన్ని పెంపొందించేమంచి సంప్రదాయమని పేర్కొన్నారు. అలాగే డా. లక్ష్మారెడ్డి అన్ని మతాలను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా ఉపవాసదారులకు ఇఫ్తార్ కోసం పండ్లను మసీదులకు పంపిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, మసీదు కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ హఫీజ్ రహ్మాన్, అబ్దుల్ ముఖిద్ హజార్ సుభాన్, శ్రీకాంత్‌సయ్యద్ అల్మాస్, నిజాం, మహ్మద్, కల్బ్, అబ్దుల్లా, సయ్యద్ మసీఉద్దీన్, అలీ అక్బర్, మహమూద్, సోహేల్, మతిన్, అబ్దుల్ నయుం తదితర బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించిన మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, మార్చి11 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఓ పేద విద్యార్థిని పదోతరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు దాటింది. ఎవ్వరి సహకారం లేక ఈ ఏడాది వెంకటమ్మ పదోతరగతిపరీక్షలు రాయలేనని కుమిలిపోతున్న సమయంలో కొందరు ఈ విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ విద్యార్థిని పదో తరగతి పరీక్షలు రాసేందుకు స్కూల్ ఆఫ్ డైరెక్టర్ నుంచి ప్రత్యేకంగా ఆర్డర్‌తో హాల్ టికెట్ పంపించిన కథనం చర్చనీయాంశంగా మారింది. ఈనెల 14 నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభం కానున్న విషయం అందరికీ తెలిసిందే. సకాలంలో వెంకటమ్మ అనే విద్యార్థిని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతుంది కానీ సమయానికి పరీక్ష ఫీజు చెల్లించలేదు. దీంతో హాల్ టికెట్ రాలేదు. విషయం తెలుసుకున్న మంత్రి వాకిటి శ్రీహరి స్పందించి వెంకటమ్మ అనే విద్యార్థిని పదోతరగతి పరీక్షలు రాయాలని రాయించేబాధ్యత తనదేనని తెలిపారు. మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని స్కూల్‌ఆఫ్ డైరెక్టర్ వారిని సంప్రదించి రూ.125 ఫీజుకురూ.2వేలుఅదనపు రుసుమును చెల్లించాడు. మూడు రోజుల్లోనే హాల్ టికెట్ అధికారికంగా కేటాయించారు. ఆ విద్యార్థిని మంత్రికి కృతజ్ఞతలు తెలిపింది.

జిల్లా టాపర్‌గా మద్దూరు విద్యార్థిని పూర్విక

మద్దూరు, మార్చి11 ప్రభాతవార్త : మద్దూరు మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జె. పూర్విక ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్‌గా నిలిచింది. యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి విడుదల చేసిన పూసల్ పహాడ్ ప్రతిభా పరీక్ష ఫలితాల్లో ఆమె 150 మార్కులకు గాను 110 మార్కులు సాధించి నారాయణపేట జిల్లాలో మొదటి స్థానం దక్కించుకుంది. మద్దూరు పట్టణానికి చెందిన పూర్విక ఈవిజయంతో పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సరిత తెలిపారు. క్రమశిక్షణతో, అకుంఠిత దీక్షతో చదివితే విద్యార్థులు తమ లక్ష్యాలను సులభంగా సాధించగలరని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు పూర్వికను అభినందించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థిని పూర్విక

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న బాల బాలికలకు శిక్షణ

మక్తల్ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త: మక్తల్ ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి మక్తల్ మున్సిపాలిటీ ప్రక్కన గల ప్రాథమిక పాఠశాలలో, 7 క్రీడ అంశాలలో ఉచితంగా మెరుగైన శిక్షణ ఇస్తున్నట్లు అధ్యక్షుడు, విశ్రాంత పి ఈ టి బి.గోపాలం తెలిపారు. ఈనెల 11న 12 మంది బాల బాలికలకు క్రీడా దుస్తులు అందజేసి నట్లు బి .గోపాలం తెలిపారు. ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఎస్‌జిటి టీచరుగా పనిచేస్తున్న జాతీయ స్థాయి (ఖోఖో సిల్వర్ మెడల్) క్రీడాకారిణి బి. దీప తన విద్యార్థులను క్రీడా పాఠశాలకు పంపాలనే తపనతో ఆన్లైన్లో దరఖాస్తు చేయించి, వారికి నా ద్వారా క్రీడలలో శిక్షణ ఇప్పిస్తున్నారని బి.గోపాలం తెలిపారు. ఇంకా ఎవరైనా క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు ఉంటే, వారు కూడా ఈ శిక్షణలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఈనెల 27వరకు ఈ శిక్షణ శిబిరం జరుగుతుందని, ఈనెల 28 నుండి మార్చి 1 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా స్థాయి క్రీడా పాఠశాల కొరకు జరిగే ఎంపికలో పాల్గొంటారని బి.గోపాలంతెలిపారు. మిగతా వివరాలకు 7702713139 ను సంప్రదించాలని తెలిపారు.

పాఠశాలకు టీవీ అందజేత

దామరగిద్ద, మార్చి 11 ప్రభాతవార్త: దామరగిద్ద మండలం అన్నసాగర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు స్థానిక నివాసి ఆంజనేయులు తన తల్లిదండ్రులు అంతారం చిన్న బాలప్ప, మొగులమ్మ జ్ఞాపకార్థంగా టీవీని విరాళంగా అందజేశారు. ఈ టీవీని గ్రామ సర్పంచ్ అనంతమ్మ, మండల విద్యాధికారి కృష్ణారెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హుసేనప్ప మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసానికి ఈ టీవీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్, ఉపాధ్యాయులు పి. ప్రవీణ్ కుమార్, తిరుపతి రెడ్డి, శారద, ఆలీ, సీఆర్పీ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల పరువు తీసేలా వ్యవహరిస్తే ఉపేక్షించం..

- గురుకుల ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి
- ప్రభుత్వం అందించిన కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

వెల్దండ, మార్చి 11 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ బాదావత్‌సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంఘిక గురుకుల పాఠశాలలో బాలికలతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. తప్పనిసరిగా ప్రభుత్వం అందించిన కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, వండిన ఆహారపదార్థాలు ప్రతి ఒక్కరికి కడుపునిండా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించి ఆహారం ఎలా ఉంది, రుచిగా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల సౌకర్యాలు, భౌతిక వసతులు, క్రమశిక్షణ నిర్వహణ పరిస్థితులను వివరంగా పరిశీలించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గురుకులాల ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తించి, విద్యార్థుల విద్యా అభ్యున్నతికి మాత్రమే కృషి చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎవరికి ఇబ్బందులు కలిగించకూడదని, సంస్థ, పాఠశాల పరువు తీసేలా లేదా ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించరాదని కలెక్టర్ హెచ్చరించారు. గురుకులాల్లో ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని తక్షణమే ఉన్నతాధికారులు, లేదా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా, వ్యక్తిత్వ, నైతిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని, గురుకులాల్లో క్రమశిక్షణ, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఉపాధ్యాయుల అంతర్గత విభేదాల కారణంగా విద్యాసంస్థలపరువు తీయకూడదు అని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే విషయాలను ఎవ్వరూ కల్పించిన ఉపేక్షించబడును కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటీవల కేజీబీవీలో జరిగిన ఘటనలపై కొంతమందిని ఉద్యోగం నుండి శాశ్వతంగా టర్మినేషన్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలి తప్ప రోడ్డుపైకి విద్యార్థులను పంపడమేమిటని కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. సమస్యలు ఉంటే బయట పరిష్కరించుకోండి పాఠశాలలో సమస్యలుసృష్టించి విద్యార్థులకు ఆటంకం కలిగించొద్దని కలెక్టర్ ఆదేశించారు. ఇకపై ఎలాంటి విషయాలపై సహించబోమన్నారు. జిల్లా కలెక్టర్ వెంటే ఆర్డీఓ జనార్దన్ రెడ్డి, తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీఓ కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

దళితులు అంటే చిన్న చూపా..?

- భీమేష్ కుటుంబాన్ని పట్టించుకోరా..
- నాటు సారా ప్రారంభంపై ఉన్న ధ్యాస దళిత కుటుంబం పై లేదా...?
- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని నిలదీసిన ప్రజా సంఘాలు

జడ్చర్ల, మార్చి11 ప్రభాతవార్త: జడ్చర్ల అనిరుద్‌రెడ్డి దళిత భీమేష్ కుటుంబాన్ని పరమర్శించక పోవడం సిగ్గు చేటని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. దళితులంటే ఎమ్మెల్యేకు చిన్న చూపా అంటూ ప్రశ్నించారు. బుధవారం జడ్చర్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. వారం రోజుల క్రితం నాగసాల గ్రామానికి చెందిన పోలె భీమేష్ ప్రమాదంలో మరణించడంతో మార్చురీలో శవాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే భీమేష్ శవాన్ని కుక్కలు పీక్కుతినే దారుణమైన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపితే జడ్చర్ల ఎమ్మెల్యేకు భీమేష్ కుటుంబాన్ని పరామర్శించడానికి కనీసం సమయం లేదా అంటూ ప్రజాసంఘాల నాయకులు మండిపడ్డారు. భీమేష్ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని పేర్కొన్నారు. ఎవరు అడగని విషయాన్ని, ప్రభుత్వమే నాటు సారా ని అరికడుతూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా మళ్లీ నాటు సారా ప్రారంభించాలంటూ ఎమ్మెల్యేవ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందంటూ దళిత సంఘాల నాయకులు మండిపడ్డారు. దళిత బిడ్డ చనిపోతే శవానికి కూడా రక్షణలేని దుస్థితిని పట్టించుకోకుండా, సారా తయారీపై ఎమ్మెల్యే మీడియా సమావేశంఏర్పాటు చేసిమాట్లాడటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. దళితుల మనో భావాలను దెబ్బతీసారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి భీమేష్ కుటుంబాని అన్నివిధాలుగా ఆదుకోవాలని కోరారు. నాయకులు కృష్ణ యాదవ్, కొడుగల్ యాదయ్య, బాలవర్ధన్‌గౌడ్, లోకేష్ నాయక్, పిట్టల మురళి, కరాటే శ్రీను గంగాపూర్ భీమ్ రాజు, మహేష్, ఇంతియాజ్ ఖాన్, కొండల్, శివ, రంగయ్య, రాఘవేంద్రచారి పాల్గొన్నారు.

తీర్థయాత్రలకు స్పెషల్ రైళ్లు

(మొదటి పేజీ తరువాయి)

3 ఏసీ ధర 26,100/ , 2 ఏసీ ధర 34,100/ ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా వెళ్తుంది. **సౌకర్యాలు:** రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, ప్రయాణ బీమా. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030733, 9281030734, 9281030744, 9281030759లకు సంప్రదించాలని. మరిన్ని వివరాలకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టూరిజం. కాం. ఐఆర్‌సిటిసి వెబ్సైట్ ని సంప్రదించాలని తెలిపారు. వేసవికాలం ప్రత్యేక హైదరాబాద్ నుంచి దేశీయ విమాన ప్యాకేజీలు: 1. కాశ్మీర్: 5రాత్రులు/6రోజులు (ఏప్రిల్:3,10,14,23) టికెట్టు ధర: రూ. 42,590/2. కాశి – అయోధ్య: 6రాత్రులు/7రోజులు (ఏప్రిల్:02) టికెట్టుధర: రూ.35,550/3. గుజరాత్: 7రాత్రులు/8రోజులు (ఏప్రిల్:03) టికెట్టు ధర: రూ.35,600/4.కర్ణాటక: 5రాత్రులు /6రోజులు (ఏప్రిల్:11) టికెట్టు ధర: రూ. 34,900/ 5. హరిద్వార్ – రుషికేశ్: 5రాత్రులు/6రోజులు (ఏప్రిల్:18) టికెట్టు ధర: రూ. 36,000 /6. చార్ ధామ్: 10రాత్రులు/11రోజులు (మే:18) టికెట్టు ధర: రూ. 74,430/ 7.లడఖ్: 6రాత్రులు/7రోజులు (టూర్ డేట్: మే:10) టికెట్టు ధర:రూ. 61,880 /8. అండమాన్: 5రాత్రులు/ 6రోజులు (టూర్ డేట్: ఏప్రిల్:21) టికెట్టు ధర: రూ. 46,950 /భారత్ గౌరవ్ మరియు దేశీయ విమాన ప్యాకేజీపై ఎల్‌టిసి వర్తిస్తుంది హైదరాబాద్ నుంచి అంతర్జాతీయ విమాన ప్యాకేజీలు: 1.నేపాల్: 6రాత్రులు/ 7రోజులు (టూర్ డేట్: ఏప్రిల్:16) టికెట్టు ధర: రూ. 55,700/2.థాయిలాండ్: 4రాత్రులు/5 రోజులు (టూర్ డేట్: ఏప్రిల్:24) టికెట్టు ధర రూ. 53,800/3.శ్రీలంక: 5రాత్రులు/ 6రోజులు (టూర్ డేట్: మే:14) టికెట్టు ధర: రూ. 62,750/4.యూరోప్: 13రాత్రులు/14రోజులు (టూర్ డేట్: మే:24) టికెట్టు ధర: రూ. 4,41,650/ .

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

అయిజ మార్చి11, ప్రభాతవార్త: గ్రామాలలో పరిశుభ్రత మరియు పరివార పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శాంతినగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామా ఓబులేసు పేర్కొన్నారు. బుధవారంమండలంలోని కిష్టపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ జయమ్మ నరేష్ ఆధ్వర్యంలో శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేపట్టిన వేసవి కాల శిబిరం లో భాగంగా గ్రామంలో పర్యటించి పర్యావరణ మరియు పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తులసి ఉప సర్పంచ్ కుమ్మరి రవి మాజీ సర్పంచ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాఘవేంద్ర అధ్యా పకులు టి రాజు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

శ్రీరంగాపూర్, మార్చి11 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన రేపల్లె పుష్పలత గత 4 రోజుల క్రితం పాముకాటుతో చనిపోవడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా శ్రీరంగాపూర్ మండలం అంబేద్కర్ కాలనీ ఉద్యోగస్తులు రాజకీయ ప్రజా ప్రతినిధులు కాలనీలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ ఆర్థిక సహాయంగా రూ. 11200లను బుధవారం అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి జె.రాము, కోశాధికారి బి.అశోక్ ఆధ్వర్యంలో దశదిన కర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయంచేయడం జరిగింది. కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ జె.ఎల్లస్వామి, డి. శ్రీనివాసులు, కె.కృష్ణయ్య, ఆర్.సాయికృష్ణ, కె.ఎల్లయ్య పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

మద్దూర్, మార్చి 11 ప్రభాతవార్త: మద్దూర్ పట్టణంలో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తున్న వారిపై పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.

మూడు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

భూత్పూర్, మార్చి 11, ప్రభాతవార్త : భూత్పూర్ మండలంలో ఈ నెల 10నుంచి వచ్చే 9వ తేదీ వరకు నెల రోజుల పాటు పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. పశువుల్లో తరచూ సోకే గాలికుంటు వ్యాధి నివారణ కోసం ఈ వైద్యశిబిరాలు పాడి రైతులకు ఎంతో ఉపకరిస్తాయని మండల పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్‌గౌడ్ తెలిపారు. మంగళ, బుధ వారాలు రెండ్రోజుల్లో భూత్పూర్, అన్నాసాగర్, కొత్తమొల్గర గ్రామాల్లో నిర్వహించిన పశువైద్య శిబిరాలలో 281గేదెలకు టీకాలు వేసినట్లు డాక్టర్ మధుసూధన్‌గౌడ్ తెలిపారు. తొలిరకోజు మంగళవారం నాటి ఆరంభ పశువైద్య శిబిరాన్ని భూత్పూర్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. తొలిరోజు 96గేదెలు, బుధవారం రోజు 185 గేదెలకు గాలికుంటు వ్యాధికి టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు.

సృజనాత్మకతను జోడిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించి ఆకర్షణీయమైన పూల కుండీలు తయారు చేయడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. రంగురం గులుగా అలంకరించి రూపొందించిన ఈ పూల కుండీల పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంటి పరిసరాలను అందంగా తీర్చిదిద్దే విధంగా ఉన్నాయని కలెక్టర్ మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. మహిళల సృజనాత్మకతతో తయారైన ఈ వస్తువులను పరిశీలించిన కలెక్టర్ బాదా వత్ సంతోష్ మహిళా సంఘాల సభ్యులను అభినందించారు. వ్యర్థ పదార్థాలను పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నా యని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల స్వయం ఉపా ధికి దోహదపడటమే కాకుండా సమాజంలో పర్యావరణంపై అవగాహన పెంచడానికి కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలు తమ ప్రతిభను మరింతగా వినియోగించి ఇలాంటి సృజనాత్మక ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కార్పొరేషన్ మహ్మద్ హుస్సేన్, సంబంధిత అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఒక రోజు శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత జిల్లా అధికారులు వివరించటం జరుగుతుందని అన్నారు. తర్వాత నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, కార్పొరేటర్ లకు రిసోర్స్ పర్సన్‌లు గ్రామ పంచాయతీ, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఒక రోజు శిక్షణకు అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పరిశీలించి సూచనలు చేశారు. తర్వాత అనంత మారుతి గార్డెన్, పంక్షన్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. పంక్షన్ హాల్‌లోవేదిక (డయాస్), షామియానా, సీటింగ్ సదుపాయం, పార్కింగ్ స్థలం, తాగునీటి సౌకర్యం తదితర విషయాలను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తు విషయమై కూడా పోలీస్ అధికారులతో సమీక్షించి తగిన పోలీస్ సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు సరిగా చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఇంచార్జి డిపిఓ, జడ్పీ సిఈఓ వెంకట రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్‌ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ ,రాష్ట్ర ఈవియం నోడల్ ఆఫీసర్ బి.హరి సింగ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్డీవో నవీన్, ఎన్నికల డిటి జాఫర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకో ఆప్షన్ లేదు.. సక్సెస్ రావాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

కృషి చేస్తున్నారని ఆమె చెప్పారు. డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఫాలోవర్స్‌ను తయారు చేయడం లేదని, లీడర్లను తయారు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేతో కలిసి ప్రయాణం చేయడం జీవితంలో గొప్పని అనుభూతి కలుగుతుంది అని ఆయన చెప్పారు. వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ఇలాంటి నాయకుడు దీపం పట్టి ఏ మూలన వెతికినా కనిపించదని, కోహినూర్ వజ్రంతనకు మాత్రం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ గుముడాల రాధ గోవర్ధన్ గౌడ్, డిఇఓ ప్రవీణ్ కుమార్, ఐఐఐటీ కళాశాల ప్రిన్సిపాల్‌శ్రావణ్ కుమార్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సోంబూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పీజీ కాలేజ్‌కు హాస్టల్స్ మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి దృష్టికి తీసుకురాగా ఇట్టి విషయానికి స్పందించి వెంటనే పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ॥ శ్రీనివాస్ కి చరవాణిలో మాట్లాడి యూనివర్సిటీ గ్రాంట్స్ నుండి పీజీ బాలికల హాస్టల్‌కు 200 విద్యార్థులకు 9 కోట్ల11 లక్షల16వేలు, పీజీ బాలుర హాస్టల్‌కు 150 విద్యార్థులకు 6కోట్ల 72 లక్షల 48 వెలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ మేరకు హాస్టల్స్ విషయంపై స్పందించిన వైస్ ఛాన్సలర్ ప్రొ॥ శ్రీనివాస్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పీజీ విద్యార్థుల చిరకాల కోరికహాస్టల్స్ త్వరలోనే నిర్మాణం చేపట్టి వారి కోరిక నెరవేరుతుందని చిన్నారెడ్డి తెలిపారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త: ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు 27వ డివిజన్ కార్పొరేటర్ ఫయాజ్ నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రొ॥ గూడూరు మనోజ, ప్రముఖ గైనకాలజిస్ట్ డా. స్మిత హాజరయ్యారు. వీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీలు సహజసిద్ధంగా కష్టపడే తత్వం కలిగి ఉంటారని, ప్రతి పురుషుని విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో ప్రస్తుతము పాలమూరు విశ్వవిద్యాలయంలో విద్యార్తినులు అధిక సంఖ్యలో చదువుకుంటున్నారు అందుకు చాలా సంతోషం అన్నారు. డా. స్మిత మాట్లాడుతూ మహిళలు పోషకాహారము తీసుకోవడం లేకపోవడం వల్ల తల్లితోపాటు పుట్టిన బిడ్డ కూడా చాలా అనారోగ్యంగా ఉంటున్నారని తెలిపారు. పోషకాలతో కూడినటువంటి ఆహారము తీసుకొని ఎక్స్ సైజ్ మెడిటేషన్ చేస్తూ వారియొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రొ॥ గూడూరు మనోజ మాట్లాడుతూ ప్రస్తుతము మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు భవిష్యత్తులో మహిళలు పురుషుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితులు రాబోతున్నాయని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయం వుమన్ సెల్ డైరెక్టర్ డా. ఎండి నూర్జాన్ మేడం మాట్లాడుతూ మహిళలు ఉన్నత చదువులు చదివి ఉన్నత రంగాలలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా. కె. ప్రవీణ, డా. సంధ్యారాణి, డా. శాంతి ప్రియ అజ్మీర, టీచింగ్, నాన్‌టీచింగ్ మహిళాఉద్యోగులువిద్యార్థులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ అసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

హాజరు వివరాలు తప్పనిసరిగా బయోమెట్రిక్ వ్యవస్థ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్ లో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే రెండు రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు కూడా తమ హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలన్నారు. కొన్ని వార్డులలో ఫ్యాన్లు పనిచేయడం లేదని గమనించి, వాటిని వెంటనే సరిచేయించి అన్ని ఫ్యాన్లు పని చేసేలా మరమ్మత్తులు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఎక్కడా పేషెంట్లు నిలబడకుండ, వారికి సౌకర్యంగా, వేగంగా వైద్య సేవలు అందేలా టోకెన్ సిస్టమ్ అమలు చేయాలన్నారు. ఆసుపత్రి టాయిలెట్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి శుభ్రం చేసి చార్ట్ లో రాయాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా, పిచ్చి మొక్కలు లేకుండా ఉంచాలని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. వేసవి నేపథ్యం లో రోగులకు త్రాగునీరు సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలో పలుచోట్ల ఫ్లోర్, పై కప్పు సంబంధించి ఉన్న లోపాలను సరిచేసేందుకు టీఎస్‌ఎంఐడీసీ సిబ్బంది రిపేర్ల వివరాలతో నివేదిక అందించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసుపత్రిలో భోజనం అందిస్తున్న సిబ్బందితో మాట్లాడి పౌష్టికాహారం అందించాలన్నారు. ల్యాబ్, రేడియాలజీ, డయాగ్నోస్టిక్ సెంటర్స్‌ను పరిశీలించి, ల్యాబ్ రిపోర్టులు, ఎమర్జెన్సీ టెస్టులు త్వరగా పూర్తి చేసి రోగులకు అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, కలెక్టర్ వెంటనే స్పందించి రోగులకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ఎంఓ హేమలత, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వార్డులో చికిత్స పొందుతున్న పేషంట్లతో మాట్లాడుతున్న కలెక్టర్

క్రికెట్‌కు మంచి రోజులు

- పాలమూరుకు మరో అరుదైన గౌరవం
- జిల్లా క్రీడా రంగానికి కొత్త అవకాశాలు
- క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా మన్నే జీవన్ రెడ్డి ఏకగ్రీవ ఎంపికతో హర్షాతిరేకాలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న యువత

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 11 ప్రభాతవార్త: పాలమూరు క్రికెట్‌కు మంచి రోజులు రానున్నాయి. జిల్లా క్రీడా రంగంలో కీలకమైన పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. జిల్లాలోని నవాబుపేట మండల పరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె జీవన్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక కావడంతో క్రీడాకారులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర క్రికెట్ పరిపాలనలో అత్యంత కీలకమైన ఈ బాధ్యతను మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి చేపట్టడం స్థానికంగా ఆనందోత్సాహాలను నింపుతోంది. హెచ్‌సీఏ కార్యదర్శి, ఖజానాదారు పదవులకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల అధికారి ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసి షెడ్యూల్ ప్రకటించారు. అర్హులైన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించగా కార్యదర్శి పదవికి మన్నె జీవన్ రెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా కార్యదర్శిగా ఎన్నికైనట్లు ప్రకటించినట్లు సమాచారం. హెచ్‌సీఏలో కార్యదర్శి పదవి అత్యంత ప్రాధాన్యత కలిగినది. రాష్ట్ర క్రికెట్ పరిపాలనను సమర్థవంతంగా నడిపించడం, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో సమన్వయం చేయడం, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిటోర్నమెంట్ల నిర్వహణ, జిల్లాల క్రికెట్ సంఘాలతో సమన్వయం, క్రికెట్‌మౌలిక వసతుల అభివృద్ధి, యువ ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం వంటి కీలక బాధ్యతలను కార్యదర్శి నిర్వహిస్తారు. అదేవిధంగా రాష్ట్రంలో క్రికెట్ అకాడమీల అభివృద్ధి, మైదానాల మెరుగుదల, యువతకు శిక్షణా అవకాశాల విస్తరణ వంటి కార్యక్రమాలకు కార్యదర్శి నాయకత్వం వహిస్తారు.

గతంలో టీటీడీ బోర్డు సభ్యుడిగా : ప్రముఖ పారిశ్రామికవేత్తగా పేరు గాంచిన జీవన్ రెడ్డి గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా కూడా సేవలందించారు. వ్యాపార రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొంటూ అనేక మందికి సహాయం అందిస్తున్నారు. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సమయంలో పేదలకు ఆర్థిక సహాయం, ఆహార సరఫరా, వైద్య సహకారం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. తన ఎంఎస్ఎన్ ల్యాబ్స్‌తో పాటు ఇతర పారిశ్రామిక సంస్థల ద్వారా అనేక మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగ సమస్య నివారణలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు.

రాజకీయంలో మన్నే : రాజకీయంగానూ జీవన్ రెడ్డికి మంచి గుర్తింపు ఉన్నది. గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అంతకుముందు జడ్చర్ల ఎమ్మెల్యే టికెట్‌ను కూడా ఆశించగా పలు రాజకీయ సమీకరణాల దృష్ట్యా సాధ్యపడలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో తన చిన్నాన్న మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించారు. పాలమూరు యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందిన ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ మన్నె సత్యనారాయణరెడ్డి స్వయాన జీవన్‌రెడ్డికి పెద్దనాన్న కావడం విశేషం. పూర్వీకుల నుంచే మన్నె వంశస్థులు జిల్లాలో రాజకీయంగా, ఆర్థికంగా పేరు ప్రఖ్యాతులు గాంచిన కుటుంబంగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జీవన్‌రెడ్డి అత్యంత సన్నిహితుడిగా కూడా రాజకీయ వర్గాల్లో గుర్తింపు ఉంది. ఇలాంటి అనుభవం, పరిచయాలు, పరిపాలనా దృష్టి కలిగిన జీవన్ రెడ్డి హెచ్‌సీఏ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం రాష్ట్ర క్రికెట్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తుంది అనే అభిప్రాయం క్రీడా వర్గాల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యం గా మహబూబ్‌నగర్ జిల్లా ఆయన సొంత జిల్లా కావడంతో జిల్లాలోని యువ క్రికెటర్లకు మరిన్నిఅవకాశాలు లభించే అవకాశం ఉందని క్రీడాభి మానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో క్రికెట్ మైదానాల అభివృద్ధి, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రతిభావంతులైన క్రీడాకారులకు రాష్ట్ర స్థాయి అవకాశాలు కల్పించడంవంటి కార్యక్రమాలు ఆయన హయాంలో మరింత వేగం అందుకునే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. మొత్తానికి పాలమూరు నుండి వచ్చిరాష్ట్ర క్రికెట్‌పరిపాలనలో కీలక బాధ్యతలు చేపట్టడం జిల్లాకు గర్వకారణమని స్థానికులు పేర్కొంటున్నారు. జీవన్‌రెడ్డి ఎంపికతో ఆయన అభిమానులు, అనుచరులు, క్రీడాభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా మన్నే జీవన్ రెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం